بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 30.06.2017 (TELUGU)**

**ప్రపంచములోని ఒక భాగము నాశనమై మిగతా ప్రపంచానికి గుణపాఠం కలిగి, దేవుని వైపు మోకరిల్లి వచ్చిన అవతారున్ని నమ్మాలని మేము సంతోషించడం లేదు. తన దుష్కర్మల అల్లాహ్ తఆలావారిని నాశనం చేయకుండా తన దుష్ఫలితము నుండి తప్పించుకొనుటకు ప్రపంచానికి తెలివి ప్రసాదించాలని మేము సంతోషించుచున్నాము, ప్రయత్నించుచున్నాము, ప్రార్థన చేయుచున్నాము.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 30.06.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

రమజాన్ తనతో అనేక శుభములను మోసుకొచ్చును. దీని వాస్తవము తెలిసినవారు దీనితో ప్రయోజనము పొందుతారు. ఈ రోజులలో ఫర్జ్ ప్రార్థనలను మంచిగా సలుపుచు అదనపు ప్రార్థనలు చేయు అనుగ్రహము లభించినదని చాలా మంది ఉత్తరములు నాకు వచ్చినవి, వచ్చుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్ పాఠములు వినే అవకాశము లభించినది. తరావీహ్ నమాజ్ సలుపు అనుగ్రహము లభించడంతో పాటు తహజ్జుద్ సలుపు అనుగ్రహము కూడ లభించినది. ఇదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్ పఠణము పూర్తి చేయు అనుగ్రహము లభించినది. ఈ స్థితి సదా కొనసాగుటకు దుఆ చేయలగరని వ్రాశారు. ఏ ఆధ్యాత్మిక అనుభూతులతో అల్లాహ్ తఆలా మాకు ప్రయోజనము కలిగించాడో, మా అశ్రద్ధ, బలహీనత, మా పొరపాటు వలన ఈ ప్రయోజనము నిష్ప్రయోజనము కాకూడదు. వీరు కోరుకుంటున్నట్లు, రమజాన్ శుభములతో వాస్తవముగా ప్రయోజనము పొందుటకు ప్రయత్నించిన వారిలో ఏమైనా లోపములు, బలహీనతలు యుండిపోయినను అల్లాహ్ తఆలా కరుణించుచు, క్షమించుచు వారి ప్రయత్నములను ఫలవంతం చేయుగాక! తన కరుణ, క్షమాగుణముతో అతడు కొనసాగించిన ఈ బహుమానమును సదా కొనసాగించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మన అడుగులు ముందుకే పడాలని, వెనక్కి పడకూడదని ప్రతి వ్యక్తి స్వయముగా కూడ దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా హక్కులు, ప్రజల హక్కులు చెల్లించుటలో మనమెంత వరకు చేరినామో అక్కడి నుండి మన అడుగులు వెనక్కి పడకూడదు. వెనక్కి జరగకూడదు. అక్కడ అడుగులు సుస్థిరముగా యుండుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలాతో అనుగ్రహము అడుగుచు ముందుకు వెళ్లుటకు, తమ తమ స్థోమతి మేరకు ప్రయత్నించవలెను, ఇందుకు అల్లాహ్ తఆలా అనుగ్రహించాలని దుఆ కూడ చేయగలరు. అల్లాహ్ తఆలా వివిధ పద్ధతులలో దాసులకు దుఆ వైపు సూచించాడు. నేను మీకు సమీపమునకు చేరుదునని చెప్పెను. ఇందులో కేవలం రమజాన్ ప్రస్తావన మాత్రమే లేదు. వ్యాకులతతో, చింతించుచు దుఆ చేయుచు నావైపు వచ్చువారి దుఆను నేను వింటాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. امن یجیب المضطر اذا دعاہ ویکشف السوء۔ (అల్ నమల్:63) అనగా విలపించుచు, పిలుచువాని ప్రార్థనను స్వీకరించి అతని బాధను ఎవరు దూరము చేయును. అల్లాహ్ తఆలా మాత్రమే విలపించువాని ప్రార్థనను విని అతని బాధలను దూరము చేయును. మరో చోట ఇట్లనెను. ادعونی استجب لکم۔ (అల్ ముమిన్:61) మీరు నన్ను పిలువుము మీకు నేను సమాధానమిత్తును. మనము పొందిన ఆధ్యాత్మిక ప్రయోజనము, మనము అల్లాహ్ తఆలా సమీపములో చేరుట, మనము చూచిన దుఆల ఆమోద దృశ్యములు సదా మనతో యుండవచ్చును. మనలో లోపములున్నను రమజాన్‌లో అల్లాహ్ తఆలా దుఆ ఆమోద, తన సామీప్య దృశ్యములను చూపి నేను మీకు అందించిన సామీప్యమును శాశ్వతముగా యుంచుకొనుటకు ప్రయత్నించవలెననే భావన కలిగించుటకు సూచించెను. రమజాన్ నెలలో మాత్రమే దగ్గరికి వచ్చునని, ఎవరైనా ఆచరించినా ఆచరించకపోయినా రమజాన్ నెలలో తప్పక అతనికి సామీప్యము ప్రసాదించాలని అల్లాహ్ తఆలాపై ఎలాంటి ఆంక్షలు లేవు. శ్రద్ధ కలిగించుటకే ఈ నెల లేదా ఈ రోజును అతడు కేటాయించెను.

రమజాన్ నెలలో అదనపు ప్రార్థనలు చేయు అలవాటు చాలా మందికి పడెను. ఇందులో విరామం రాకుండా

ప్రయత్నించుచు ఇందుకు దుఆ చేసినచో రాత్రి దృఢ సంకల్పము చేసి నిద్రించినచో అల్లాహ్ తఆలా సామీప్యము నుండి సదా లబ్ది పొందవచ్చును. అల్లాహ్ తఆలా సామీప్యము లభించినచో మానవుడు అల్లాహ్ తఆలా ఆశ్రయములో చేరును. అతని రక్షణలో యుండును. రాత్రి దుఆలు చేయడంతో పాటు పగలు కూడ అల్లాహ్ తఆలాను స్మరించడం, ప్రార్థించడంతో ఈ సామీప్యము లభించును. దైవ స్మరణ వైపు సూచించుచు ఎంతో హెచ్చరికతో కూడిన పదములలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దైవ స్మరణ చేయువాడు దైవ స్మరణ చేయనివాడు సజీవ, మృతువుతో పోలియుండును. జీవము పోయు ఈ సామాగ్రి అల్లాహ్ తఆలా మనకు సంవత్సరం పొడుగునా అందించెను. కొన్ని రోజుల కొరకు మాత్రమే తమను తాము పరిమితం చేసి మిగతా రోజులలో అల్లాహ్ తఆలా విషయము వైపు దృష్టి సారించకపోవడం మానవున్ని నిర్జీవిగా చేయును.

రమజాన్‌లో ఏ సురక్షిత రక్షణలో వచ్చుటకు, గట్టి కోటలోకి వచ్చుటకు ప్రయత్నించిరో, ఆశ్రయము పొందిరో ఆ ఆశ్రయములో యుండుటకు అన్ని జాగ్రత్తలను ఉపయోగించుట మన కర్తవ్యము. మన అజాగ్రత్త, అశ్రద్ధ వలన మనము కోట నుండి బయటికి వచ్చి బద్ధ శత్రువు చేతిలో చిక్కకూడదు. అల్లాహ్ తఆలా ఇచ్చిన ఆశ్రయములో యుండుటకు అనుక్షణం దుఆలు, సత్కార్యములు చేయు వైపు ప్రత్యేక శ్రద్ధ కలిగించవలెను. దుఆలు, దైవస్మరణ వైపు అధిక దృష్టి సారించగలరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

అల్లాహ్ తఆలా స్వయంభువు చాలా అధికంగా పదే పదే విలపించుచు దుఆ చేయనంత వరకు అతడు పట్టించుకోడు. ఒకరి భార్య లేదా పల్లవాడు వ్యాధికి గురై లేదా తీవ్ర వాజ్యము మోపబడినచో అతనికి ఈ విషయముల వలన ఎంత బాధ కలుగును. అందుకే దుఆలో కూడ నిజమైన కలత, వ్యాకులత పరిస్థితి ఏర్పడనంత వరకు అది ప్రభావము చూపక నిరర్థకమై పోవును. కనుక ఆమోదము కొరకు విలపించుట తప్పనిసరి. అనగా ఆమోదమునకు విలపించుట నియమముగా యుండును. దుఆ చేసేటప్పుడు కేవలం నోటితో మాటలు పలుకడం, పైపైగా కాక ఒక వ్యాకులత, కలతతో దుఆ చేయవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మన ఈ వ్యక్తిగత పరిధిని దాటి జమాఅత్ కొరకు కూడ చాలా దుఆ చేయవలెను. ముస్లిం సమాజము కొరకు చాలా దుఆ చేయవలెను. తమ దేశముల కొరకు కూడ చాలా దుఆ చేయవలెను. ప్రపంచముపై కమ్ముకుంటున్న ప్రమాదములు దూరమగుటకు కూడ దుఆ చేయవలెను. హృదయములో దుఖము కలిగేటట్లు దుఆ చేయవలెను. తమ వ్యక్తిగత విషయాల వరకు మాత్రమే పరిమితం కాక విశాల దృక్పథముతో దుఆ చేయుట కూడ అల్లాహ్ తఆలా సామీప్యము కలిగించుటకు కారణమగును. జమాఅత్‌ను తమ దుఆలలో చేర్చుట ప్రతి అహ్మదీ కర్తవ్యము. పాకిస్తాన్‌లో జమాఅత్ స్థితిగతుల గురించి ప్రతి ఒక్కరికి తెలుసు. కనుక ప్రత్యేక దుఆల అవసరం గలదు. పాకిస్తాన్‌లో నివసించుచున్న అహ్మదీయులు తమ కొరకు ప్రత్యేక దుఆలు చేయవలెను.

ఇదే విధముగా అల్‌జీరియాలో కూడ జమాఅత్‌నకు విరుద్ధముగా ఒక ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టుచున్నారు. ఒకరిద్దరు తప్ప మిగతా అహ్మదీయులందరు దృఢముగా తమ విశ్వాసముపై స్థిరముగా యున్నారు. అన్ని రకాల త్యాగములు చేయుటకు సిద్ధముగా యున్నాము, మీరు చింతించకూడదని నాకు వారు వ్రాస్తారు. వీరు ఎలాంటి కఠిన ప్రతిస్పందన చూపడం లేదు, తమ విశ్వాసమును కూడ వీడడం లేదు వీరెటువంటి ప్రజలని అక్కడి ప్రభుత్వమునకు అంతుపట్టడం లేదు. విశ్వాసమును వీడకుండా శిక్షలు అనుభవించడానికి స్త్రీ, పురుషులందరు సిద్ధముగా యున్నారు. అహ్మదీ వద్ద దుఆ అను ఆయుధము యున్నది, అల్లాహ్ తఆలా శుభములపై నమ్మకమున్నందుకే ఇలా జరుగుచున్నది. ఈ పరీక్షా కాలము ఒక రోజు ముగియును, అల్లాహ్ తఆలా తప్పక మా దుఆలను వినునని నమ్మకమున్నది. అల్లాహ్ తఆలా గట్టి కోటలో ఆశ్రయము పొందుటకు మనము మన దుఆలను, దైవస్మరణను కొనసాగించడమే కాక పెంచవలసిన అవసరమున్నది. దుఆల వైపు దృష్టి సారించుట ప్రతి అహ్మదీ కర్తవ్యము. తమ పై ఆపద, ఇబ్బంది కాలము రావచ్చునని తమకు నేరుగా ఎలాంటి ప్రమాదు లేదనే ఆలోచనతో దుఆలలో సోమరులైన వారు కూడ గుర్తుంచుకోవలెను. విశ్వాసమును రక్షించుకోదలచినచో అల్లాహ్ తఆలా ఆశ్రయములో రావలసిందే. ఇటువంటి పరిస్థితి ఏర్పడక ముందే దుఆల వైపు దృష్టి సారించగలరు. నేడు ఎవరికైనా బాహ్య రూపంలో ప్రాపంచిక సౌలభ్యములు యున్నను కష్టము, ఇబ్బందులను ఎదుర్కొంటున్న అహ్మదీ సోదరుల కొరకు దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా వారి జమాఅత్‌పరమైన ఇబ్బందులను కూడ దూరము చేయుగాక! వ్యక్తిగత ఇబ్బందులను కూడ దూరము చేయుగాక!

విదేశాలలో యున్న లేదా అభివృద్ధి చెందిన దేశాలలో నివసించుచున్నవారు కూడ తమను తాము సురక్షితముగా భావించకూడదు. ఈ పశ్చిమ, అభివృద్ధి చెందిన దేశాలలో ఇస్లాంనకు వ్యతిరేకంగా ఏర్పడిన ధోరణి వలన అహ్మదీయులు కూడ ఇబ్బందికి గురి కావచ్చును. ఇతర ముస్లిముల వలె మేము ఆచరించము, ఇస్లాం శాంతియుత బోధనను మేము పాటించువారమని నిస్సందేహముగా మనము తెలుపుతాము. ఇస్లాంనకు విరుద్ధమైన జాతీయవాద వ్యతక్తులచే ముస్లిములకు విరుద్ధముగా చర్యలు చేపట్టుచున్న సంఘటనలు ఇక్కడ కూడ మొదలైనవి.

ముస్లిముల స్థితి లేదా అహ్మదీయుల స్థితి మాత్రమే కాదు మొత్తం ప్రపంచ స్థితులు అల్లాహ్ తఆలాను అసంతృప్తికి గురి చేసే విధముగా తమ వినాశనము వైపు వెల్లుచున్నట్లు మారుచున్నవి. ఇప్పుడు పెద్ద శక్తులు ముస్లిములను పరస్పరం జగడమాడుచున్నట్లు చేయుచున్నవి. ముస్లిములు వారి చేతిలో కీలుబోమ్మలుగా మారి తమ శక్తిని బలహీనం చేసుకుంటున్నారని నేను గత కొన్ని సంవత్సరముల నుండి చెప్పుచున్నాను. తమ దేశ ప్రగతిని కొన్ని దశకముల వెనక్కి నెట్టినారు. ప్రస్తుతం కనిపించుచున్న అమెరికా ప్రణాళిక చాలా భయంకరంగా యున్నది. సీరియాలో యుద్ధ పరిస్థితులను సృష్టించుచున్నారు. ఈరాన్ సహాయము నేరుగా సీరియాకు అందేటట్లు ఇంకా సృష్టింతురు. ఇటువంటి స్థితిలో ఈరాన్ సైన్యమును కూడ పంపవచ్చును. తద్వారా అమెరికా, ఇజ్రాయిల్ ఈరాన్‌తో తమ శత్రుత్వమును తీర్చుకొందురు. ఇలా నేరుగా ఈరాన్‌తో యుద్ధము మొదలగును. దురదృష్టముగా సవూది అరబ్ కూడ వారికి సహకరించవచ్చును. బాహ్యముగా ఇదే కనిపించుచున్నది. ఇస్లాంనకు విరుద్ధముగా గల కపటము, కుట్రతో ముస్లిం దేశములను అస్థిరపరచుటకు ఈ శక్తులు చర్యలు చేపట్టుచున్నవి. చేపట్టును. కాని ఈ యుద్ధం పరిమితంగా యుండదు. ఎదుటి పక్షమునకు సహాయముగా రష్యా కూడ బహిరంగంగా ముందుకు వచ్చును. దీనిని అప్పుడప్పుడు వారు వ్యక్తపరుస్తున్నారు కూడ. ఇదొక ప్రపంచ యుద్ధముగా మారవచ్చును.

నేడు ఖతర్ సమస్య కూడ గలదు. ముస్లిములు జగడమాడుటకు మరొక ప్రయత్నము. వర్గపోరు వలన ఒక అసూయ ఏర్పడుట ఉగ్రవాదము కంటే తీవ్రమైనది. ధనార్జనకు కూడ ఇదొక ప్రయత్నము. తమ అధీనములో యుంచుకొనుటకు కూడ ఒక ప్రయత్నము. నిస్సందేహముగా ఖతర్‌పై ఆంక్షలు విధించమని మొదట సవూది అరబ్‌నకు అమెరికా చెప్పెను. అమెరికా అధ్యక్షుడు పర్యటించిన తరువాత అమెరికా అనుమతి లభించిన తరువాతనే ఖతర్‌కు వ్యతిరేకంగా చర్యలు చేపట్టినారని మీడియాలో ప్రచురితమైనది. ఈ ధోరణి ఏర్పడిన తరువాత సవూది అరబ్, వారి మిత్ర పక్షాలు సంధి కొరకు చాలా కఠిన ఆంక్షలు విధించారు. వారు కొంత సడలింపు ధోరణి పాటించాలని ఇప్పుడు అమెరికా ప్రభుత్వము చెప్పుచున్నది. ఇప్పుడు ఖతర్‌పై సానుభూతి చూపి ఈ విషయములో మేము న్యూట్రల్‌గా యున్నామని తెలుపుచున్నారు. ముస్లిములకు విరుద్ధముగా ఒక కుట్ర పన్నుచుండడమే కాక ఇస్లాంనకు విరుద్ధముగా మోసము జరుగుచున్నది మేము దీని నుండి తప్పించుకోవాలని ముస్లిం దేశములకు అర్థము కావడం లేదు. యుద్ధ ప్రారంభమునకు మిడిల్ ఈస్ట్ లేదా అరబ్ దేశముల సమస్య మాత్రమే కారణం కాదు. అమెరికా – కోరియా మధ్య వివాదము కూడ ప్రతి రోజు తీవ్రమగుచున్నది. అమెరికా ద్వారా ఏదేని చిన్నపాటి ఆయుధము ఉపయోగించబడినా లేదా నష్టము కలిగించుటకు కాక కేవలం భయపెట్టుటకు మాత్రమే అయినను కోరియా ద్వారా ఆయుధము ఉపయోగించబడినచో ఇది ఈ ఖండంలో దారుణమైన యుద్ధమునకు దారి తీయును. ప్రపంచ స్థితులు చాలా భయంకరంగా యున్నవి. చైనా కోరియాకు సానుకూలంగా యున్నను భయంకరమైన యుద్ధ ఫలితములను గమనించుచు కోరియాకు నచ్చచెప్పుటకు అది కూడ ప్రయత్నించుచున్నది. అమెరికాకు కూడ నచ్చచెప్పుటకు ప్రయత్నించుచున్నది. సైబర్ దాడులు కూడ భయంకర పాత్ర పోషించవచ్చును. నేటో లేదా ప్రపంచములోని క్లిష్ట సమస్యలలో ఎక్కడనైనా సైబర్ దాడి జిరగినచో అది తీవ్ర వినాశకర యుద్ధమునకు కారణమగునని, భవిష్యత్తులో మేము ఇటువంటి దాడిని భరించలేమని కూడ నేటో లోని ఒక ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచము తన వినాశనమునకు తానే కారణమగుచ్నునది. ప్రపంచీకుల ప్రగతి, వారి రక్షణకు తామే నమ్మకస్తులమని భావించుచున్నారు. ఇది వారి వినాశనానికి దారి తీయవచ్చును. తమ స్వార్థముల వలన ప్రపంచ నేతలు పూర్తిగా అశ్రద్ధులైనారు. ప్రపంచములోని అతి పెద్ద శక్తి అధ్యక్షుడు తమ పొట్టులో కూర్చొని గాలి మాటలు మాట్లాడుచు ప్రపంచము నేను చెప్పినట్లు నడుచునని భావించినప్పుడు అతని ఈ మాటలు పరిస్థితులను మరింత క్షీణింపజేయును. తమ గర్వము వలన, తన ప్రతి ప్రత్యర్థి, ముస్లిములతో ద్వేషము వలన ముస్లిములను అంతమొందించుటకు సిద్ధమైన్నాడు. వివిధ కారణముల వలన ప్రపంచములో ఏర్పడుచున్న పరిస్థితులు వాటి భయంకర ఫలితముల

నుండి అతడు కూడ సురక్షితముగా యుండలేడని అతను ఊహించడం లేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇస్లాం కేంద్రపు రాజు కూడ నిజాయితిపరుడు కాకపోవడం, తమ లాభములు, తమ ప్రాంత పెత్తనమును నమ్మించుటకు ముస్లిమేతరుల జోలిలో పడి ఇస్లాంను బలహీనం చేయడం ముస్లిముల దురదృష్టము. ప్రపంచము యుద్ధముల వినాశనము, విధ్వంసము నుండి తప్పించుకొనుటకు ఒకే కారణము గలదు. ఈ వినాశనముల నుండి మానవత్వమును రక్షించుకొనుటకు ప్రతి అహ్మదీ బాధతో దుఆ చేయుట. ప్రపంచములో నివసించుచున్న మానవులతో సానుభూతి వ్యక్తపరచుచు తమపై ఇంకా పడని, ఊహకందని బాధలు, ఆపదలను ఊహించుచు వారి కొరకు దుఆ చేయవలెను. ముస్లిం సమాజము కొరకు కూడ దుఆ చేయవలెను. తమ స్థాయిని, తమ బాధ్యతలను గుర్తించుటకు అల్లాహ్ తఆలా వారికి కూడ తెలివిని ప్రసాదించుగాక! ఇతరులు, ఇస్లాం వ్యతిరేక శక్తుల జోలిలో పడకుండా యుందురు గాక! వారి రక్షణ, వారి ప్రగతి కొరకు అల్లాహ్ తఆలా ఏ అవతారున్ని పంపినాడో అతన్ని వారు నమ్ముదురు గాక! ఇదే విధముగా ఇక వ్యాకులతతో, మానవత్వాన్ని రక్షించుకొనుటకు కూడ దుఆలు చేయగలరు, యుద్ధములు సంభవించకూడదని కూడ దుఆలు చేయగలరు. దుఆలు, దానముల ద్వారా ఆపదలు దూరమగును.

సవరణ వైపు దృష్టి సారించినచో ఈ యుద్ధములు తొలగిపోవచ్చును. ప్రపంచములోని ఒక భాగము నాశనమై మిగతా ప్రపంచానికి గుణపాఠం కలిగి, దేవుని వైపు మొకరిల్లి వచ్చిన అవతారున్ని నమ్మాలని మేము సంతోషించడం లేదు. తన దుష్కర్మల వలన అల్లాహ్ తఆలా ఎవరిని నాశనం చేయకుండా తన దుష్ఫలితము నుండి తప్పించుకొనుటకు ప్రపంచానికి తెలివి ప్రసాదించాలని మేము సంతోషించుచున్నాము, ప్రయత్నించుచున్నాము, ప్రార్థన చేయుచున్నాము. మసీహ్ మౌవూద్ చెంతన చేరడంతోనే రక్షణ కవచము లభించవచ్చును లేదా లభించునను ఈ సందేశమును అందరికి అందించుట మసీహ్ మౌవూద్ దాసుల కర్తవ్యము మాత్రమే కాదు వారి కొరకు దుఆలు కూడ చేయగలరు. మన దుఆలతో అల్లాహ్ తఆలా వారికి బుద్ధి ప్రసాదించాలని, వినాశనకర గుండములో పడకుండా అల్లాహ్ తఆలా వారిని రక్షించాలనే నమ్మకముతో దుఆలు చేయగలరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దుఆ చాలా పెద్ద ధనము, శక్తి. పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల దీని గురించి ఆసక్తి కలిగించబడెను. దుఆ ద్వారా కష్టముల నుండి మోక్షము పొందిన వారి స్థితులు కూడ ప్రస్తావించబడినవి. సందేశహరుల జీవితముల మూలము, వారి సఫలములకు అసలు, ముఖ్యమైన కారణము ఇదే దుఆ. తమ విశ్వాస, ఆచరణ శక్తులను పెంచుకొటనుటకు దుఆలు చేయగలరు. దుఆల వలన ఎటువంటి మార్పు కలుగుననగా సఫలమైన అంతము లభించును. అల్లాహ్ తఆలా మనందరికి మంచి అంతము ప్రసాదించుగాక! మనమెన్నడు షైతాన్ జోలిలో పడకుండా యుందుము గాక! అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశముల మేరకు జీవితములను గడుపువారమగుదుము గాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.............................................................................

.............................................................................

.............................................................................